

# వందే వాల్మీకికోకిలమ్

ఉప్పులూరి కామేశ్వరరావు

# వందే వాల్మీకికోకిలమ్



2014

ఉప్పలూరి కామేశ్వరరావు

# వందే వాల్మీకికోకిలమ్

రచన:
**ఉప్పులూరి కామేశ్వరరావు**

ప్రథమ ముద్రణ
**జూన్ 2014**

**© రచయిత**

టైటిల్ & లేఅవుట్ డిజైన్: **కె.రామకృష్ణ**

**ప్రచురణ**
**ఉప్పులూరి కామేశ్వరరావు**
C-502, Hemadri Towers, Bagh Ameeri, Kukatpally,
**HYDERABAD 500072**
Phone:040 23060460

**ప్రతులకు**
**శ్రీజయలక్ష్మీ పబ్లికేషన్స్,**
2-22-310/97C వెస్ట్రన్ హిల్స్,
కూకట్‌పల్లి, హైదరాబాద్ **500085**
ఫోన్: 040 23050986

ముద్రణ:
**సంహిత గ్రాఫిక్స్**
అమీర్‌పేట, హైదరాబాద్ **500016**
ఫోన్ 040 23731620

వెల: **రూ. 100=00**

# వాల్మీకి రామాయణంలో రాముడు మానవుడే

**మ**ళ్ళీ మనముందుకో రామాయణం. '**వందే వాల్మీకికోకిలమ్**'. అయినా దీని ప్రత్యేకత దీనిది.

భౌతికశాస్త్రం లోతెరిగిన శాస్త్రవేత్త, ఆచార్యుడు, నైతికవిలువలు నిలబెట్టడంకోసం రచించినది. ఇది వత్తులు చేసుకుంటో కాలక్షేపం చేసేవారికోసం కాదు. ఒత్తిడితో బాధపడుతున్న యువతరం కోసం. పెత్తనంతో ప్రపంచాన్ని జయించాలనుకునేవారి కోసం కాదు. ప్రేమతో ప్రపంచాన్ని అక్కున జేర్చుకోవాలనుకునేవారికోసం. దబాయించి వాదించేవారికోసం కాదు. గుబాళించేలా మాట్లాడాలనుకునేవారికోసం.

వాల్మీకిమహర్షి వేదధ్వని తరంగాలను రామకథమీద మాడ్యులేట్ చేసి మానవ జాతికందిస్తే, ఉప్పులూరి కామేశ్వరరావుగారు రామాయణాన్ని శాస్త్రీయ విజ్ఞాన వేదికమీద మాడ్యులేట్ చేసి మనకందిస్తున్నారు.

అందుకోండి. అవగాహన చేసుకోండి. ఆచరించండి.

**మహాసహస్రావధాని**
**డా. గరికిపాటి నరసింహారావు**

**వే**దాల్లో, బృహత్కథలో, పురాణాల్లో ఎన్ని కథలు లేవు! వాటన్నిటినీ కాదని, అటు వాల్మీకి నుంచి ఇటు ఉప్పులూరి కామేశ్వరరావుగారి వరకూ అందరూ రామాయణాన్నే ఎందుకు రాశారంటే ...... రాస్తున్నారంటే దానికి జవాబు ఒక్కటే.

రామకథకి విరామం లేదు. అది వినే వారికి విసుగులేదు. చదివేవారికి కొదవ లేదు.

ఎళుత్తచ్చియన్ మలయాళ రామాయణంలోనూ, తులసీదాసు హిందీ రామాయణంలోనూ, అధ్యాత్మరామాయణంలోనూ రాముడు దేవుడయితే అసలు సిసలు వాల్మీకి రామాయణంలో రాముడు మనిషి. మానవోత్తముడు.'ఆత్మానం మానుషం మన్యే' అని మానవమూర్తిగానే రాముడు మనకు దర్శనమిస్తాడు.

సుఖదుఃఖాలూ, కామక్రోధాలూ మనలాగే అనుభవిస్తూ మనవాడేననిపిస్తూ రాముడు మనకన్నా అధికుడై, ఉన్నతుడై వెలుగుదారులూ, వెన్నెలతావులూ చూపిస్తాడు.

ఈ విషయం చెప్పడానికే వాల్మీకి రాముణ్ణి దేవుణ్ణి చెయ్యలేదు. మానవుడిగానే చిత్రీకరించాడు. కాదంటే ఇది చదవండంటూ ఉప్పులూరి వారు **'వందే వాల్మీకి కోకిలమ్'** రాశారు.

ఆదికావ్యం రామాయణం మనలోని నిరాశా నిస్పృహలని ఛేదిస్తుంది. ఆశావాదాన్ని పెంపొందిస్తుంది. కష్టాలు మనిషికేనంటూ వాటిని ఎలా ఓర్చుకోవాలో చెప్తుంది. వాటినుంచి ఎలా బయటపడాలో కూడా మార్గదర్శనం చేయిస్తుంది.

ఇవన్నీ మనల్ని దగ్గర కూర్చోపెట్టుకుని మనకోసం మనసారా చెప్తున్నారు ఉప్పులూరివారు. వినండి!

ఇంద్రియాల్ని జయించి రాముడు జీవితాన్ని ఏ విధంగా విజయవంతం చేసుకున్నదీ, ఇంద్రియ పరాజితుడు రావణుడు జీవితంలో ఏ విధంగా ఓడిపోయిందీ తెలుసుకోండి.

చదవండి! తరించండి!

**ఎ.ఎన్.జగన్నాథశర్మ**
**ఎడిటర్: నవ్యవీక్లీ.**

**ఈ** '**వందే వాల్మీకికోకిలమ్**'లోని కథాకథనపద్ధతి ఆద్యంతం సుమనోహరం. మిత్రుల సంభాషణలద్వారా రామాయణామృతాన్ని లోకానికి అందించిన తీరు అద్భుతం. భౌతికశాస్త్ర్య సౌరభాన్ని శ్రీమద్రామాయణసుధతో కలిపి అందించిన హృద్యమైన రచన యిది.

**ప్రొఫెసర్. కె. నీలకంఠం**
**సంస్కృతశాఖాధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ**

**రా**మాయణాన్ని కావ్యదృష్టితోనే కాకుండా విజ్ఞానదృష్టితో కూడా అనుశీలన చేసిన నూతనప్రయోగం యీ పుస్తకం. రామాయణంలో మనకి తెలియని శాస్త్రీయ, సాంకేతిక విషయాలెన్నో నిక్షిప్తమై ఉన్నాయి. వాటిని వెలికితీసి ఆధునిక విజ్ఞానంతో సమన్వయం చెయ్యడంలో రచయిత కృతకృత్యులయ్యారు. రచన సంభాషణ పూర్వకంగా ఉండడంతో

మరో ప్రయోజనం కూడా సిద్ధించింది. పాఠకులకి కలిగే సందేహాలు చదువుతూండగానే తీరిపోతాయి.

ఈ తరహా పుస్తకాన్ని రచించిన రచయిత అభినందనీయులు.

**జానకీజాని**
**(సామవేదం జానకిరామశర్మ)**

**'వందే వాల్మీకికోకిలమ్'** చదివాను. ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది.

మీరు చదివింది సైన్సు. అయినా రామాయణంమీద మంచి కృషి చేసారు. రామాయణంలోని సైన్సు, సైకాలజీ విషయాలమీద దృష్టిపెట్టి చాలావిషయాలు సాధించారు.

గతంలో కీ.శే. శ్రీపాద, వసంతరావు వెంకటరావు వంటివాళ్ళు చదివింది సైన్సే అయినా సాహిత్యంలో విశిష్టమైన కృషి చేసారు. వారి కోవలో మీరూ చేరారు. చాలా సంతోషం.

**సాహిత్యకళానిధి**
**విశ్వనాథం సత్యనారాయణమూర్తి.**

# మనసులో మాట

**నే**నొక ఫిజిక్స్ లెక్చరర్ని.

సుమారు 40 సంవత్సరాలుగా ఎంసెట్, ఐఐటి పరీక్షలకు, ఎంచుకున్న విద్యార్థులకు కోచింగ్ ఇచ్చాను.

ప్రతి క్లాసులోనూ ఆఖరి అయిదు నిముషాలూ రామాయణం గురించి చెప్పేవాణ్ణి. దానిని కేవలం మతపరమైన సెంటిమెంట్‌తోనో, భక్తి భావంతోనో మాత్రమే కాకుండా ఒక కావ్యంగానో, సెవరల్ స్టెప్స్ టు సక్సెస్ ఇన్ లైఫ్ అని వ్రాసిన పుస్తకంగానో కూడా చదవాలని చిన్న చిన్న ఉదాహరణలతో చెప్పాను.

అందులో ఉన్న ఫిజిక్స్ గురించి, రాజ్యపరిపాలనావిధానం గురించి, ఆనాటి పరిపాలనా వ్యవస్థ సామర్థ్యం గురించీ చెప్పాను. వ్యక్తిత్వ వికాసం, పోజిటివ్‌థింకింగ్, ఆప్టిమిజమ్, డిఫయెన్స్ ఇన్ డిఫీట్, మేగ్నానిమిటీ ఇన్ సక్సెస్ వంటి మనం మాట్లాడుకునే మంచి మంచి విషయాలు ఈనాడు ఎవరో కనిపెట్టి మనకి దిగుమతి చేసినవి కావనీ, అవన్నీ మనవాతావరణంలోనూ మనకి ఒంటబట్టే భాషలోనూ రామయణంలో చెప్పారని చెప్పాను.

నా దగ్గర చదువుకునేందుకు సాధారణంగా తెలివైన విద్యార్థులే చేరేవారు. కొంతమంది దీనిని, తప్పదు కనుక, బోరు కొట్టినా భరించారు. కొంతమంది బాగా స్వీకరించారు. బహుశా కొంతమంది తీరిక వేళల్లో దీన్ని గురించి చర్చించే వాళ్ళనుకుంటాను. అలా అనుకోడానికి కారణం ఉంది.

ఆదివారం డౌట్స్ క్లియర్ చేసే క్లాసు ఉండేది. అందులో ఫిజిక్స్ గురించే కాకుండా రామాయణం గురించి కూడా విద్యార్థులు కొన్ని ఆసక్తికరమైన ప్రశ్నలు వేసేవారు.

ఏ సెంటిమెంట్‌తోనూ మసకబారని మనస్సులతో ఆలోచించే వయసు కనుక వాళ్ళ ప్రశ్నలు చాలామటుకు ఆలోచింపచేసేవే ఉండేవి. కొన్నిటికి నేనే సమాధానం చెప్పగలిగాను. రామాయణాన్ని తెలుగువారికి

అందుబాటులోకి తెచ్చిన పద్మశ్రీ బిరుదు గ్రహీత ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు గారిని అడిగి తెలుసుకుని కొన్నిటికి సమాధానం చెప్పేవాడిని.

వాళ్లడిగిన కొన్ని ప్రశ్నలకి ఏం చేసినా సమాధానం దొరికేదికాదు.

విద్యార్థులు నిర్మొహమాటంగా అడిగిన ప్రశ్నలనీ, వాటికి నేను చెప్పిన సమాధానాలనీ, కొన్నిటికి సమాధానాలు చెప్పలేక చేతులెత్తేసిన విషయాన్నీ నిజాయితీగా ఒక పుస్తకంగా వ్రాయాలనుకున్నాను.

ఆలోచించగా వీటిని నలుగురు మిత్రుల మధ్య సంభాషణగా వ్రాస్తే బాగుంటుంది అనిపించింది.

అలా ఎందుకు అంటే అసలు వాల్మీకిమహర్షే రామాయణం కథలో ఉన్న బిగువూ, కథనంలో ఉన్న సొగసూ సంభాషణలలో చూపించాడు. ఆయన చేసిన అద్భుతమైన వర్ణనలనీ, మానవ స్వభావాన్నీ, అనేక పరిస్థితులకి ఒకే వ్యక్తి స్పందనలు ఎన్ని విధాలుగా మారుతాయో విశ్లేషించి చూపించిన అపూర్వమైన సంభాషణలనీ తీసేస్తే మిగిలిన కథ అంతా ఎవరు వ్రాసినా పాతిక పేజీలు మించదేమో అనిపిస్తుంది.

అది సరే. నేను తీసుకున్న నలుగురు మిత్రులనీ నాలుగు అవగాహనా స్థాయిలలో ఎంచుకోవడం వలన రకరకాల ప్రశ్నలనీ, వాటిపై చర్చనీ వ్రాయడం సులువైంది.

దీనిని పంపగానే మినీ నవలగా ప్రచురించిన ఆంధ్రభూమి సంపాదకులకు కృతజ్ఞుణ్ణి. వారు నా ఫోన్ నెంబరు కూడా ప్రచురించడంతో చాలామంది నాతో మాట్లాడారు. ఆంధ్రభూమి మాసపత్రికకు ఎన్ని దేశాల్లో పాఠకులున్నారో తెలిసింది. వారందరి అభినందనలకూ కృతజ్ఞతాభివందనం.

దీనిని వ్రాయాలనే సంకల్పం చెప్పగానే వెన్ను తట్టి ప్రోత్సహించిన వారు మాన్య గురువర్యులు ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడుగారు. శ్రీరామచంద్రం శిరసా నమామి.

ఈ రచనకు మొదటి పాఠకులు మిత్రులు శ్రీచలమచర్ల వేంకట శేషాచార్యులుగారు. చదవగానే ఇది ప్రజలలోకి బాగా వెడుతుందని ప్రోత్సహించి, నాకెన్నో సూచనలిచ్చారు. వారి అభిమానానికి కృతజ్ఞుణ్ణి.

నేను మూడుసార్లు ప్రూఫ్ చూసినా ఇంకోసారి చూస్తే బాగుండు ననుకుంటుంటే ఆ పని నేను చేస్తానని మిత్రులు శ్రీచింతలపాటి రామకృష్ణగారు ఎంతో శ్రద్ధ వహించి సరి చూసారు. వారికి కృతజ్ఞుణ్ణి. సొగసుగా బుక్‌మేకింగ్ చేసి ఇచ్చిన చిరంజీవి రామకృష్ణకి నా శుభాశీస్సులు.

తెలుగునాట బొమ్మలకు తనదైన శైలిలో అపూర్వమైన రూపమిచ్చిన ప్రముఖచిత్రకారుడు బాపు గారు. నేను 'మిథునం' శ్రీరమణగారితో ఈ పుస్తకానికి బాపుగారి ముఖచిత్రం ఉంటే బాగుంటుందేమో అనగానే వారు మాట్లాడి నాకు ముఖచిత్రం వచ్చే ఏర్పాటు చేసారు. శ్రీరమణగారికీ, బాపుగారికీ కృతజ్ఞత తెలియచెయ్యడం కంటే ఏమీ చెయ్యలేను.

ఈ పుస్తకం ప్రచురణ భారం వహించిన ఆంధ్రాబ్యాంకు వారికి నా ధన్యవాదాలు.

ఒక పుస్తకానికి అందమైన రూపం ఎలా ఇవ్వాలో తెలిసిన ప్రింటరు నరేంద్రగారు. వారు ప్రత్యేకమైన అభిమానంతో ఈ పుస్తకానికి రూపమిచ్చారు. వారికి కృతజ్ఞుణ్ణి.

ఆరునెలలుగా సాగిన ఈ రచనని ఎన్ని మార్పులూ, చేర్పులూ చేసినా ఓరిమిగా డి.టి.పి. చేసి ఇచ్చిన నా అర్ధాంగి ఉమ సహకారం వలననే నేను దీనిని పూర్తి చెయ్యగలిగాను.

ఈ పుస్తకం ఎవరికైనా రామాయణం పట్ల ఏ కొద్దిపాటి అయినా ఆసక్తి కలిగిస్తే నేను ధన్యుణ్ణవుతాను.

హైదరాబాదు, **ఉప్పులూరి కామేశ్వరరావు**
12-06-2014

# వందే వాల్మీకికోకిలమ్

## 1

**"శా**స్త్రీ! కొన్నాళ్ళు రామాయణం గురించి చెప్పు." అన్నాడు శేషయ్య.

ప్రభల సీతారామశాస్త్రిగారి కళ్ళు దట్టమైన కనుబొమల కింద ఒక్క లిప్తకాలం మెరిసినట్లు కనిపించాయి. ముఖంలో ఏ భావం కనబడకుండా ఉండడం ఆయన ప్రత్యేకత.

శాస్త్రిగారు ఆరడుగుల ఆజానుబాహువు. దృఢమైన శరీరం. దబ్బపండు రంగు. పెద్ద ముఖం. తలమీదా గడ్డంమీదా ఒకే పొడవులో ఉన్న అరంగుళం వెంట్రుకలు. సగం నలుపు. సగం తెలుపు. సాల్ట్ అండ్ పెప్పర్ అని వర్ణించడానికి సరిపోతుంది. తల వెనక చిన్న పిలక.

విశాలమైన నుదుటిమీద దిద్దిన విభూతిరేఖల మధ్యలో ఉన్న కుంకుమబొట్టు ఉదయిస్తున్న సూర్యుడిలా ఉంటుంది.

మల్లెపువ్వులాంటి తెల్లటి ఖద్దరు పంచె, తెల్లటి సన్నఖద్దరు లాల్చీ వేసుకుని సర్వశుక్లా సరస్వతీ అన్నట్లుంటారు. ఆయన్ని చూడగానే నమస్కరించాలనిపిస్తుంది.

ఆయన చిన్నతనంలోనే వేదం, సంస్కృతం నేర్చుకున్నారు. అరవయ్యేళ్ళు దాటినా ఆ అధ్యయనం మానలేదు. ఇంగ్లీషు చదువూ సమాంతరంగా సాగింది. కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సు పూర్తిచేసి ఆలిండియా ఇంజనీరింగ్ సర్వీసులో సెలక్టయి రైల్వేలో చేరారు. అనేక ఉన్నతపదవులు నిర్వహించి 55వ ఏట వలంటరీ రిటైర్మెంట్ తీసుకుని స్వగ్రామం ఇందుపల్లి వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారు.

ఇందుపల్లి కోనసీమలో అమలాపురం దగ్గర ఉన్న చిన్న పల్లెటూరు.

అమలాపురంలో బస్సు దిగి మెయిన్‌రోడ్డుమీద అంబాజీపేట వెళ్ళేదారిలో ఒక అరమైలు దూరం వెడితే గోదావరి కాలవమీద ఈదరపల్లి వంతెన వస్తుంది. ఆ వంతెనకు ఎడమ వైపున సామిల్లులుంటాయి. అవి దాటుకుని కాలవ గట్టున దిగువకు వెడితే సుమారు రెండుమైళ్ళదాకా కాలవకు వంతెన కనబడదు.

ఆ కాలవగట్టున ఇప్పుడైతే రోడ్డు ఉంది. పూర్వం అది మట్టిబాటే. ఆ గట్టున ఉన్న నల్లరేగడి నేల వేసవిలో ముఖానికి రాసుకునే టాల్కం పౌడరులా మెత్తగా అయిపోయి,

అడుగు పడితే చాలు ఆరంగుళాల ఎత్తు దుమ్ము లేచేది. వర్షాకాలంలో అడుసులా అయిపోయేది. దానిమీద పరాకుగా కాలు వేస్తే జర్రున జారిపోయేది. లేదంటే దిగబడిపోయేది. వర్షాలు వెనకబడి శీతాకాలం వస్తే ఆ మట్టి అడ్డదిడ్డంగా గట్టిపడేది. రెండెడ్ల బళ్లు నడిచినపుడు ఎడ్ల కాళ్ళకిందా, బళ్ళ చక్రాలకిందా నలిగి కాలవగట్టున నడవడానికి వీలైన రెండు బాటలు ఏర్పడేవి. ఆ కాలంలో గ్రామస్థులు ఆ బాటలోనే ప్రయాణంచేస్తూ, ఆ జీవితాన్నే తృప్తిగా, ఆనందంగా గడిపారు.

ఆ కాలవకు ఎడమపక్కనున్న భూములు కాలవకంటే పల్లంలో ఉంటాయి. అక్కడ వరి ఊడుస్తారు. కుడివైపు పొలాలు కొంత మెరకగా ఉంటాయి. అక్కడ మోటనూతులూ, బోరింగులూ ఉపయోగించి కొబ్బరితోటలూ, అరటితోటలూ, కొబ్బరితోటల్లో అరటితోటలూ వేసేవారు. నచ్చినవాళ్ళు వరి పండించేవారు.

రెండుమైళ్ళు దాటాక సిమెంటువంతెనా, ఇంకొంచెం కిందకు వెడితే కాలవమీద వైరూ వస్తాయి.

ఆ వంతెన దాటి ఊళ్ళోకి ప్రవేశిస్తుంటే కుడి ఎడమలకు ఉన్న వీధులను ద్రావిళ్ళ గరువు, పుల్లెలవారి గరువు  అనేవారు. ఆ గరువులు దాటితే ఊరి చెరువు. చెరువు గట్టున మర్రిచెట్టు.

ఆ గ్రామం పేరు దేశమంతటా వ్యాపించటానికి కారణం మహామహోపాధ్యాయ ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడుగారు ఆ గ్రామంలో పుట్టడం. ఆయన అసాధారణ ప్రజ్ఞావంతులైన పండితులు. వివిధ శాస్త్రాలలో దిట్ట. ఇంకొకరెవరూ వ్రాయడానికి సాహసించని అనేక ప్రమాణ గ్రంథాలు రచించారు. ఆయనకు దేశంలోని సంస్కృతపండితులు నీరాజనాలు పట్టారు.

వారి ఖ్యాతితో పాటు వారు పుట్టిన ఇందుపల్లి గ్రామం ఖ్యాతి కూడా దేశమంతటా వ్యాపించింది. వారివలన ఇందుపల్లి పేరు అనేక శ్లోకాలలోకి ఎక్కింది. ఆ గ్రామాన్ని పవర్‌పాయింట్ ప్రజంటేషన్లలో అనేక విశ్వవిద్యాలయాలలో జరిగిన సెమినార్లలో చూపించారు.

గ్రామం మధ్యలో విష్ణ్వాలయం ఉంది. గ్రామానికి అరఫర్లాంగు దూరంలో శివాలయం ఉంది. రెండు గుళ్ళకూ మధ్య ఊరి బావి ఉంది.

సాయంత్రం అయ్యేసరికి నూతిగట్టున కొందరూ, విష్ణ్వాలయం దగ్గిర కొందరూ, శివాలయం దగ్గిర కొందరూ పిచ్చాపాటీకి చేర్తారు.

శివాలయం దగ్గర క్రమం తప్పకుండా రోజూ చేరే స్నేహితులు నలుగురు. వారు కూర్చునేందుకు నాపరాళ్ళతో చిన్న అరుగులు కట్టించుకున్నారు.

ఆ నలుగురు స్నేహితులూ ఆ గ్రామంలోనే పుట్టి పెరిగారు. నున్న శేషయ్య, ప్రభల సీతారామశాస్త్రి, సత్తి వెంకట్రెడ్డి ఒకటిరెండేళ్ళ తేడాలో సమవయస్కులే. ముగ్గురూ చురుకైన వాళ్ళు కావడంతో పెద్ద చదువులు చదివారు. శేషయ్య కమర్షియల్‌టాక్సు అసిస్టెంట్ కమీషనర్ చేసి రిటైరయ్యాడు. వెంకట్రెడ్డి పిడబ్ల్యూడీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చేసి రిటైరయ్యాడు.

వాళ్ళు ఎక్కడెక్కడ ఉద్యోగాలు చేసినా వారి చిన్ననాటి స్నేహం చెక్కుచెదరలేదు. వారి కుటుంబాలలోనూ ఆ ఆత్మీయతే అలవాటయింది.

యాభయ్యవపడిలో పడుతుండగానే ముగ్గురూ ఆలోచించుకున్నారు. పిల్లలు ఎలాగూ దూరప్రాంతాలకీ, విదేశాలకీ వెళ్ళిపోయారు. జీవన తొలిసంధ్య ఏ ఊళ్ళో గడిపారో మలిసంధ్య కూడా ఆ ఊళ్ళోనే గడపాలని నిర్ణయించుకున్నారు. అందుచేత ముగ్గురూ రిటైరయ్యాక ఇందుపల్లిలో స్థిరపడ్డారు.

ఈ ముగ్గురికీ మరొక స్నేహితుడున్నాడు, ముత్యాల సుబ్బారావు అని. ఆ ఊళ్ళో ఎవరూ అతన్ని సుబ్బారావు అని పిలవరు. అందరూ బుల్లబ్బులు అంటారు. అతడు బియ్యే చదివి స్వగ్రామంలోనే ఉంటూ అమలాపురంలో సామిల్లు పెట్టాడు. అదికాక వడ్డీ వ్యాపారం చేసాడు. బాగా సంపాదించి గ్రామమంతటికీ ఐశ్వర్యవంతుడయ్యాడు.

భార్యాపిల్లలతో కలిసి కనీసం ఏడాదికొకసారైనా తన ముగ్గురి స్నేహితులతో కొన్నాళ్ళు గడిపేవాడు.

ఆ నలుగురు మిత్రులూ రోజూ సాయంత్రం శివాలయం దగ్గర కలిసి, గుళ్ళో నీరాజన మంత్రపుష్పాలు మొదలయ్యే వరకూ కబుర్లు చెప్పుకుంటారు. ఆ తరువాత దైవదర్శనం చేసుకుని ఇళ్ళకు వెడతారు.

నలుగురూ స్థితిమంతులూ, విద్యావంతులూ కావడంతో వ్యవసాయం చూసుకోవడం, గ్రంథపఠనం మినహా వేరే పనేదీ లేదు.

"శాస్త్రీ! ఏమంటావు?" అన్నాడు శేషయ్య.

శాస్త్రిగారు నవ్వారు.

"హైకోర్టు జడ్జీ పమిడిఘంటం కోదండరామయ్యగారు అనుకుంటాను, ఓ మంచి మాట చెప్పారు. శేషయ్య కోరిక వింటే అది జ్ఞాపకం వచ్చింది."

"ఏమిటది?" అన్నాడు వెంకట్రెడ్డి.

"రామాయణం తెలియనిది ఎవరికి? పూర్తిగా తెలిసినది ఎవరికి?"

"దానికీ నువ్వు రామాయణం చెప్పడానికీ సంబంధం ఏమిటి?" శేషయ్య నిలదీసాడు.

"శేషయ్యా! నీకొక్కడికే కాదు, రామాయణం చదివిన వారెవరికైనా కలిగే భావమే ఇది. ఎంత శ్రద్ధగా చదివినా, ఎన్నిసార్లు చదివినా మళ్ళీ ఇంకొకసారి చదవాలనిపిస్తుంది. అనిపించడమే కాదు. మళ్ళీ చదివినప్పుడు అంతకుముందు గమనించని విశేషమేదో తప్పక కనబడుతుంది."

"శాస్త్రీ! నేను రామాయణం చదివిన మాట నిజమే. కానీ, తెలిసినది గట్టిగా అంటే సాలిడ్‌గా లేదనిపిస్తోంది. కథ అంతా తెలిసినా నా అవగాహనలో ఎక్కడో గుల్లతనం ఉందనిపిస్తోంది. అలా ఎందుకనిపిస్తోందో తెలియదు.

ఆ కథని తృప్తిగా ఆస్వాదించాలంటే ఆ గుల్లతనం పోవాలి. అందుకే నిన్ను ఒకసారి చెప్పమంటున్నాను."

శాస్త్రిగారి కళ్ళలో వచ్చిందా లేదా అన్నట్లు కొంటెతనం చమక్కుమని వచ్చి మాయమైంది.

"చూసారా! నేను చెప్పినదే తనూ అంటున్నాడు. తనకు కథ మొత్తం తెలుసునట! అయినా నేను మళ్ళీ చెప్పాలిట!"

"శాస్త్రీ! నా సమస్య నేను అర్థం చేసుకోవడం కాదు. నా పిల్లలూ, మనవలూ రామాయణం గురించి ఏమైనా అడిగితే వాళ్ళు కన్విన్స్ అయ్యేలా చెప్పలేకపోతున్నాను. మన తరం ఆలోచనలు వేరు. ఈ తరం ఆలోచనలు వేరు. ఈ తరాన్ని చేరుకోవడం మనతరం కాదేమో అనిపిస్తోంది.

మనం ఆనందంగా స్వీకరించే తీరులో రామాయణాన్ని మన పెద్దలు మనకు అందించారు. మనంకూడా మన తరవాతి తరం స్వీకరించేలా దీన్ని అందించాలి. అదే కదా ఋషిఋణం తీర్చుకోవడమంటే! అందుకే మన పిల్లలకోసం మనం రామాయణాన్ని చర్చించుకోవాలి అంటున్నాను."

"ఏ తరం విన్నా రామకథలో వచ్చే మార్పేముంటుంది?" అన్నాడు వెంకట్రెడ్డి.

శేషయ్య నిదానంగా సమాధానం చెప్పాడు.

"మొన్న అమెరికా నుంచి వచ్చిన మనవడికి రామాయణం గురించి చెప్పబోతే వాడు అ కథ అంతా తనకు తెలుసన్నాడు. అశోక్ బేంకర్ వ్రాసిన ప్రిన్స్ ఆఫ్ అయోధ్య నవలే

కదా రామాయణం అని ప్రశ్నించాడు. నాకు తల తిరిగిపోయింది. రామాయణంలో ఒక రొమేంటిక్ నవల లేక సస్పెన్స్ థ్రిల్లర్ లాంటి కథ తప్ప మరేమీ లేదా?

యండమూరి వీరేంద్రనాథ్ ఒక నవలలో వ్రాసినట్లు హీరోయిన్‌ని విలన్ కిడ్నాప్ చేసి తన డెన్‌లో దాచిపెడితే హీరో విలన్‌ని చంపి హీరోయిన్‌ని రక్షించడమేనా రాయాయణం?

నేటి రచనను చాలావరకూ వ్యాపార దృక్పథంతో తూకం వేస్తున్నారు. అలా చేస్తే రచనా విధానానికి ప్రధానలక్ష్యం జనంచేత ఉత్కంఠతో చదివించడం, కొనిపించడం అవుతుంది. ఆవిధంగా బేంకర్ మసాలా దట్టించి వ్రాసిన నవలే రామాయణం అని పిల్లలూ మనవలూ అనుకుంటూంటే అది కాదని చెప్పవలసిన కర్తవ్యం మన తరానికి ఉందని నేను నమ్ముతున్నాను.

మనతరం ఆలోచించి, చర్చించి ఏ దృక్పథంతో చూసినా రామాయణ మహాకావ్యాన్ని మనకందించిన వాల్మీకి మహర్షి లక్ష్యాలు, ఆ కావ్యంలోని మౌలికవిలువలు, పాత్రల వైశిష్ట్యం స్పష్టంగా తెలిసేలా అవగాహన చేసుకోవాలి. మన తరవాతి తరానికి అందించాలి. ఇదీ నా ఉద్దేశ్యం."

వెంకట్రెడ్డీ, బుల్లబ్బులూ శేషయ్య ఆలోచనని సమర్థించారు. అందరూ శాస్త్రిగారివైపు చూసారు.

"శేషయ్య ఆలోచన చాలా బాగుంది. కాని, ఆ విధంగా ఎంతవరకూ నేను చెప్పగలనో నాకైతే తెలియదు. ఒక పని చేద్దాం. నేను మొదలుపెడతాను. అందరం చర్చిద్దాం" అన్నారు.

"ఇంకేం. ఈరోజే మొదలుపెడదాం." అన్నాడు శేషయ్య ఆనందంగా.

"లేడికి లేచిందే పరుగు అన్నట్లు శేషయ్యకి అంతా కంగారే. సరే. ఎక్కడ మొదలు పెడదాం? వెంకట్రెడ్డీ! నువ్వు చెప్పు."

"మొదటినుంచీ మొదలుపెట్టు."

శాస్త్రిగారు ప్రశాంతంగా మొదలు పెట్టారు. ఆయన ముఖంలో ఏ భావం లేకపోయినా, కళ్ళలో గాంభీర్యం కనబడింది.

"శ్రీమద్రామాయణం గానీ, మహాభారతం గానీ, శ్రీమద్భాగవతం గానీ కొన్ని రాజవంశాలను పొగడడానికో లేక పంచతంత్రం వంటి నీతికథలు చెప్పడానికో చేసిన రచనలు కావు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vande+Valmiki kokilam**

* * *